BHARATH SAMACHAR DIGITAL

12, డిసెంబర్ 2025, శుక్రవారం భారత్ సమాచార్

సంగారెడ్డిలో ప్రశాంతంగా తొలి విడత పోలింగ్ పూర్తి



భారత్ సమాచార్, సంగారెడ్డి జిల్లా: జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ విజయవంతంగా పూర్తయింది. ఏడు మండలాల్లో కలిపి మొత్తం 87.96 శాతం పోలింగ్ నమోదైంది. ఈ మేరకు అధికారులు డిసెంబర్ 11న వివరాలు వెల్లడించారు. తొలి విడతలో సంగారెడ్డి, కంది, కొండాపూర్, సదాశివపేట, పటాన్‌చెరు, గుమ్మడిదల, హత్నూర మండలాలలో పోలింగ్ జరిగింది. మొత్తం 1,95,323 మంది ఓటర్లకు గాను, 1,71,804 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలాల వారీగా పరిశీలిస్తే, హత్నూర మండలంలో అత్యధికంగా 90.06% పోలింగ్ నమోదు కాగా, పటాన్‌చెరులో 84.21% నమోదైంది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసిందని అధికారులు తెలిపారు.

© 2025 Bharath Samachar